

# పులిమీద పుట్ర

★ ★ ★

కం. శ్రీనివాస రామానుజాచార్యులు

★

ఉదయం 6-30.

"వాసేవ్! రెండు పాలూ వచ్చేశాయా! ఓవల్టిను తయారుకాలేదూ! ఎన్నటి వాటాలో పాలికేక—ఇవాళ ఇంక ఆఫీసుకు వెళ్ళనక్కర లేదేమిటి? అప్పుడే ఆఫీసంతా మూగిపోయుంటారు ఇనకేనిమా రాలకుండా పార్టీలు—

ఓవల్టిన్ లో పటికి బెల్లం వెయ్యి—

ఆ క్రితంరోజు రాత్రే ఆ ఇంటి వాటాలో అద్దెకి ప్రవేశించాం, ఇట్లో వాళ్ళు మాకు కొత్త, మేము ఇంట్లో వాళ్ళకు కొత్త.

ఓవల్టిన్—పటికి బెల్లం-మందుకూడా దొరకదని 1946 జూన్ రోజులు-"ఎవరో పెద్ద ఉద్యోగి గాబోలు అదృష్టవంతుడు" అనుకుంటూ, బావమరదిచేత లెక్కలు చేయిస్తున్నాను అరుగుమీద కూర్చుని.

ఎదురింట్లో గడియారం ఏడు కొట్టింది. మళ్ళా లౌడ్ స్పీకరు స్వరంతో, వాకిటిగుమ్మం ముందు నుంచుని, ఆయనే, "నిన్న జమీందారుగారిచ్చిన పద్దిరూపాయలనోట్లకట్ట పెద్దబీరువాలో వెండి భరిణెలో పెట్టేను. దాంట్లోవి పదినోట్లు పర్సులో పెట్టి, పర్సూ, కోటూ ఇలా ఇయ్యి" మా బావమరది అటు చూస్తూ లెక్క తప్పు చేశాడు.

10-30—

రెండు మెతుకులు తిని కచ్చేరికి పోదామని కాళ్ళు కడుక్కోటానికి బావిదగ్గర కెళ్ళేటప్పటికి, సైరన్ ధ్వనితో, "పది పచ్చళ్ళూ, 30 కూరలూ, 50 పులుసులూ పెట్టుకుంటావు - తెమలనియ్యకుండా! నెలకి నలభై పారేస్తానన్నా వంటవాణ్ణి ఒక్కడూ కుదరటంలేదు! ఏదో కాస్త బంగాళా దుంపలు నేతిలో వేయించి, కొబ్బరికాయ పెరుగు పచ్చడి తగలేసే చాలదూ! ఆ కేచేడి ఇప్పుడే పెట్టుకోవాలి! అసలే కొత్తడి మంచివాడు కాడు. సరిగా 11 గంటలకే తయారవుతాడు."

చీర ఆరేయటానికి వచ్చిన మా ఆవిడ అలాగే నిలబడిపోయింది గుడ్లు మిటకరిస్తూ.

"మీ ఆఫీసెక్కడేమిటి బావా? మరదలం గాబోలు—

"నిన్న మీరు బస్సులో వస్తూంటే ఊరిబయట కనపడలేదూ లక్ష రూపాయలు పెట్టి కట్టిన మూడంతస్తుల మేడ—పైన పెద్ద అంతా!

"అబ్బా—బడి వేళవుతూంది. అన్నం పెట్టవేమిటే, అక్కా!" అన్న మా బావమరది పిలుపు విని, నేనూ, ఆవిడా మళ్ళీ బాహ్యప్రపంచంలో పడ్డాము.

ఎక్కడ లేటు పడుతుందో అని ముక్కానోటా కొట్టుకొని, కోటేసుకుని బయల్దేరాను.

## 2

అప్పుడే రోడ్డుమీద దీపాలు వెలిగేయి, కాళ్ళీడ్చుకుంటూ రైలుగేటు దగ్గరకు చేరుకున్నాను.

ముందు గావుకేక "ఏయ్ రిక్షా!—తాటాకుల బుట్ట, కాగితాల కట్టలతో, పొద్దుటి ఆయనే, నెమ్మదిగా 'అణా ఇస్తాను, అదిగో ఆ కనబడే పచ్చ మేడపక్కనే యిల్లు" నెమ్మదిగానే "ఏమిటి ఆలోచిస్తున్నావు. 10 గజాలు దూరంకూడా లేదు కాదోయి." రిక్షావాడు మెత్తపడ్డాడు.

రిక్షాముందు-నేను వెనక, ఇంటి సమీపాన్ని కొచ్చేశాం.

"గంట బాగా మోగించవోయి!" "అప్పు- కుడిచేతి వేపు గుమ్మమేనోయి. బుట్ట లోపల పెట్టు."

"ఇంత బతుకు బ్రతికి బాబయ్యా" కిళ్ళీబడ్డు బుట్ట ఆకులమీద పెడుతూ,

నీ కొంపం - బరువేముంది - గ్లాస్లో పంచెలు, చీరలేగా అందులోవి - ఏమిటో పడక అలవాటు లేకగాని, లేకపోతే రిక్షా ఎందుకు?"

గడపలో అడుగుపెట్టేటప్పటికి, మా బావ మరిది, మూతి తుడుచుకుంటూ, ఆయనకేసి చూసి నవ్వుతూ, ఇల్లు మారుమోగిపోయేట్టుగా, "అక్కా ఇవాళ నువ్వు చేసిన గులాబ్జాంకంటే మైసూరుపాకు బాగుంది. కోవా బాదంపాలలాగుంది. పాల్యాలో జీడిపప్పు వేగనేలేదు. ఇంక కారపు పనులా—

"రాము ఇలారా" అని లోపలికి పిలిచి, "ఏమిట్రా హడావుడి చేస్తున్నావు" అన్నాను.

"ఏంలేదు బావా! ఆ ఎదటివాటా ఆయన్ని చూస్తే నాకు నవ్వొస్తుంది. ఈయన సంగతంతా బళ్ళో మార్యం చెప్పేడు. ఆయన పెళ్ళాం గుమాస్తాట! నెలకి 30 రూపాయలు జీతం-పొద్దున్నే పిల్లను ఇంటికి వెడతాట—గోల్డు ఫ్లేకు పెట్టెలో డక్కాను సిగరెట్లు పెట్టుకుని కాలుస్తాట! అన్ని-ఆయన్నవి కోతలేట. ఎవరినన్నా కొత్తవాళ్ళని చూశాడా, మరి కోస్తాట-గట్టి డాబుకోస్తాట్!

"షేక్, ఇంకేం, ముఖ్యంగా ఇంట్లోగా ఉండరోయి— సరిపోతుంది." కోడా-ఎంత భోగట్టా తీశావురా బాబూ ఒక్కపూటలో!

"అయ్యో! ఈ తెలివికేం — కొనుక్కురావాలా!" అందుకుంది వాళ్ళక్క, లాంతరు బల్లమీద పెడుతూ.

"పోవే అక్కా! నీకేం తెలియదు." అంటూ వీధిగుమ్మంలోకి పరిగెత్తి, మాధవకవళంవాడి కంతసాయిలో, "ఏయ్! డ్రైవర్! ఇంకా కారు తీసుకురాలేదేం, షెడ్డులోంచి, చెప్పి పావుగంటైంది, బీచికి పోవద్దూ, ఒక్కసారి వాల్టోగ్ అయిదో జరిమానా తిగిలిస్తేగాని జబ్బు వదలదు." అంటున్నాడు.

"మీవాడు సంకల్పసిద్ధుడు, ఏలూరులో సముద్రాన్ని సృష్టించాడు మాడు" అన్నాను మా ఆవిడతో కర్మం చాలక.

"అయ్యో—నేర్చాలిసినవన్నీ నేర్చాడు ఒక్కటైనా తక్కువకాకుండా-బతుకు తెరువు లక్షణాలన్నీ" కనుబొమ్మలు ముడేసుకుంటూ వాళ్ళ అక్క రుసరుస.—

పైగా నా మీద—మంచి వ్యాఖ్యానం!!


# రీటా

తలవెండ్రుకలను పెంచును



రీటా కుదుళ్ళకు బలమునిచ్చి, నిగనిగలాడు నిడుపాటి వెండ్రుకలను పెంచుటకు అద్భుతమైన హెయిర్ టానిక్. తలవెండ్రుకలు రాలుట, నెరయుట, చుండ్రు, బట్టతల, పేనుకొరుకు, ఇంకను తలవెండ్రుకలకు సంబంధించిన సమస్త వ్యాధులను రీటా అమోఘముగ పనిచేయును. వేనవేలు వాడి గుణమును పొందియున్నారు. మీరుకూడ నేటినుండి రీటాయే వాడుడు.

రీటా హిందూదేశమంతటా దొరకును.

వెల సీసా 15 అణాలు




RITA
HAIR TONIC